# Official Spokesperson's response to media queries on the Indian Consulate in Kandahar

July 11, 2021

# కాందహార్‌లోని భారతీయ దౌత్య కార్యాలయంపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూలై 11, 2021

**కాందహార్‌లోని భారతీయ దౌత్య కార్యాలయం (కాన్సులేట్)పై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందం బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“ఆఫ్ఘనిస్థాన్‌లో చోటుచేసుకుంటున్న భద్రతాపరమైన పరిస్థితులను భారత్ నిశితంగా గమనిస్తోంది. మా సిబ్బంది రక్షణ మరియు భద్రత అనేవి అత్యంత ముఖ్యమైనవి. కాందహార్‌లోని భారతీయ కాన్సులేట్ జనరల్ కార్యాలయాన్ని మూసివేయలేదు. అయితే, కాందహార్ నగరానికి సమీపంలో తీవ్రమైన పోరు నేపథ్యంలో ప్రస్తుతానికి భారత్‌కు చెందిన సిబ్బందిని వెనక్కి తీసుకొచ్చాం. పరిస్థితులు సద్దుమణిగేవరకు ఇది పూర్తిగా తాత్కాలికమైన చర్యేనని నేను ఉద్ఘాటిస్తున్నాను. స్థానిక ఉద్యోగులతో కాన్సులేట్ తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది.

కాబూల్‌లోని మా రాయబార కార్యాలయం ద్వారా వీసా మరియు దౌత్యపరమైన సేవల కల్పనను కొనసాగించడానికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆఫ్ఘనిస్థాన్‌తో ముఖ్యమైన భాగస్వామిగా, శాంతియుతమైన, సార్వభౌమ మరియు ప్రజాస్వామ్యబద్ధమైన ఆఫ్ఘనిస్థాన్ కోసం భారత్ కట్టుబడి ఉంది.”

**న్యూఢిల్లీ**

**జూలై 11, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.